## మినీకథ

అయినా ఈ రోజుల్లో ఆడాళ్ళు మారిపోతున్నారు. మీ దాసి గానైనా పడుండ నివ్వండీ అనటంలేదు. ఎదురు తిరగడాలూ, మాటకి మాట అనెయ్యడాలూను. ప్చ—విచారంగా నిట్టూర్చాడు విజ్ఞానమూర్తి.

"కాఫీ చెప్పి అరగంటైంది. వాచీ పది నిముషాలే అని చెబుతోంది. దీనికి హోటల్ వాడికీ ఏదైనా లాలూచీ వుందేమో. టైము కూడా రెలెటివిటీని పాటిస్తుందని అయిన్‌స్టీన్ హోటల్లో కూర్చునే కనిపెట్టి వుంటాడు. అసలు అయిన్‌స్టీన్ ఎప్పుడైనా హోటల్‌కి వెళ్ళాడా? అవును వెళ్ళాడు. ఓ జోకు కూడా చెబుతారు. కళ్ళజోడు మర్చిపోయి మెనూ కార్డు సర్వర్‌కిచ్చి చదవమన్నాట్ట. వాడేమో "మీలాగే నాకూ చదవటం రాదండీ" అనేశాట్ట. అయిన్‌స్టీన్‌దీ లవ్ మారేజే పైగా ఫస్ట్ వైఫ్‌కి విడాకులు ఇచ్చేశాడు. ఇదే మాట.... విడాకులిస్తానని రాధని బెదిరిస్తే ఊరుకుంటుందా? "ఇక్కడెవరూ పడి ఏడవటం లేదు. ఇచ్చేస్తే ఇచ్చెయ్యండి" అనేసింది.

అమ్మ నాన్నగారితో ఎప్పుడైనా ఇలా అందా? ఆయన ఎన్ని తిట్టినా నోరు మూసుకుని పడి వూరుకొనేది. ప్చ. రోజులు మారిపోతున్నాయి. నాన్నగారో సారి అమ్మని వదిలేస్తానంటే ఎంత ఏడిచిందీ? తాతగారు కూడా వచ్చి ఇదయ్యారు. కాళ్ళా వేళ్ళాపడి. బామ్మ సర్ది చెప్పేదాకా నాన్నగారు ఊరుకోనేలేదు.

బామ్మపోయి అప్పుడే అయిదేళ్ళవుతోంది. ఇప్పుడే గనక బామ్మ బతికుంటే ఎంత బాధపడేదో? ఎదిరించే పెళ్ళాం వచ్చిందంటే బాధపడదూ మరి.... ఆడదన్నాక నేపథ్యం వుండాలమ్మా అనేది అస్తమానూ. నేపథ్యం అంటే అర్థం ఏమిటో. బహుశా వినయం అయివుంటుంది. బొత్తిగా వంచాడింపు లేకుండా పోతోంది నీకని అమ్మని కోప్పడేది. వంచాడింపంటే ఏడ్జస్టు అవడం కాబోలు."

సర్వరు కాఫీ తెచ్చి బల్లమీద పెట్టాడు. ఇంకో ప్లేటులో బిల్లు కూడా పెట్టి వెళ్ళిపోయాడు.

"బిల్లు చేతికిచ్చెయ్యక ప్లేట్లో పెట్టడం ఎందుకు? టిప్పు ఇవ్వరా మూండాకొడకా అని చెప్పటం కాకపోతే? ఇవ్వకపోతే ఏం చేస్తావోయ్ అని అడగాలనుంటుంది. వెధవది. వీళ్ళకి అసోసియేషన్‌లుంటాయి. అందరూ కలిసి కొట్టినా కొడతారు. ఘరానా దోపిడీ ఎక్కువైపోతోంది."

విసుక్కున్నాడు ఆ మూర్తి. ఆలోచనలు ఓ దారిలో నడిచి చావటంలేదు.

పొద్దున్నే రాధతో పోట్లాట అయింది.

"తొమ్మిదైనా అన్నం వుడకలేదు. ఆఫీసుకెప్పుడు చావమంటావ్?"

"గాస్ అయిపోయింది. మూడుసార్లు కాఫీయిచ్చి. ఈ నీళ్ళకి రసనాయిలు స్టౌమీద...."

"ఆ(మా అమ్మ ఏనాడూ గ్యాస్‌పొయ్యి ఎరగదు. ఎనిమిది గంటలకల్లా గుండిగలు వార్చి పారేసేది."

అందులో కోపగించుకొందుకేం వుందో మరి. చ(రుమంటూ లేచింది. "మీ అమ్మగారికే అన్నీ చాతనవును. నేనెందుకూ పనికిరాను. నాకేం రాదు....సరేనా?"

"అయినా కోప్పడకుండా వుండాల్సింది. వెధవది మూడుసార్లు కాఫీ ఇచ్చి, వేణ్ణీళ్ళు కాచి అదే స్టౌ మీద వంట చెయ్యాలంటే. అయితే మాత్రం మొగుడన్నాక ఒకట్రెండు మాటలంటాడు. ఆఫీసులో అడ్డమైన చాకిరీ చేసి సంపాయించి పోస్తున్న వెధవకి పెళ్ళాన్ని కాస్త విసుక్కునే హక్కు లేకపోతే ఇంక పెళ్ళెందుకుట?" అనుకుంటూ లేచి నిలబడ్డాడు విజ్ఞానమూర్తి.

"రాధకి యీసారి చాలా కోపంవచ్చింది. తనకీ వచ్చింది. ఈసారి స్ట్రిక్టుగా నిలబడాలి. రాధచేత బతిమాలించుకుని షిమస్ట్ బెగ్ మీ. షి మస్ట్ బెగ్ మై పార్డన్. నన్ను క్షమించండీ అని కాయితం రాయించుకు మరీ....

## ఉయ్యాల

బాగంటి శరత్ బాబు



అవును రాదు. ఇదిగో నీకేమ్మీరాదు. రాదుగాక రాదు. నిన్నే.వింటున్నావా? రాదూ అని చెబుతున్నాను" అలా ప్రారంభమై పదేళ్ళ వెనక్కెళ్ళి అన్నింటినీ చుట్టబెట్టుకుని వచ్చింది.

ఏమిటో అపాలజీ లెటర్. తనూ ఓసారి కాలేజీలో రజియాబేగాన్ని ఏడిపించినందుకు ప్రిన్సిపాల్‌కి అపాలజీ లెటర్ రాసిచ్చాడు. అప్పుడు పీకిదాకా కసివచ్చింది రజియా బేగం మీద. పాపం అమ్మాయి మంచిదే.

# మినీకథలు

తర్వాత ఎలక్షన్లో తనకి ప్రచారం చేసింది. ఓటు కూడా వేసేవుంటుంది. అప్పట్లో ఆడ పిల్లలకి తవంటే కాస్త మోజు వుండేది.

ఆ మాట కొస్తే క్రిష్ణవేణి ఎన్ని సార్లు నోట్బుల్సడగలేదూ? కాస్త చొరవ తీసు కుంటే ఓ తియ్యటి జ్ఞాపకం మిగిలి వుండేది."

సైకిల్ బెల్ వినిపించడంతో ఆలోచ నలు చెదిరిపోయాయి.

మళ్ళీ సర్దుకుని నడుస్తూ "రాధకి బుద్ధి చెప్పటం ఎలా?" అని ఆలోచించ సాగేడు.

"అనవసరపు ఆలోచనలన్నీ వస్తాయి. ఈ మెదడు ఓ కోతి లాంటిది. రాధని తను ఇలాగే అన్నాడు. నీదో కోతి మొహం అని. "అందుకేగా మీకు నచ్చాను" అంది. ఆ మాత్రం ధైర్యంగా మాట్లాళ్ళేకపోతే ఇంక పెళ్ళెందుకూ?

అనవసరంగా కోపం తెచ్చుకున్నా(. వెర్రి మనిషి అన్నం తిందో లేదో? ఏడుస్తూ కూర్చుని వుంటుంది. తన బ్రతుకు బద్దలై పోయిందనుకుని వుంటుంది. ఈ పెళ్ళితో తన గొంతుకోక్కాశారనుకుని ఛ.... ఛ.... ఏమో ఎవరు చెప్పగలరు?"

లంచ్ టైముదాకా ఎల్లాగో గడిపేశాడు. ఇంక ఏ పనీ తలకి పట్టలేదు. భరించలేక హాఫ్‌డే లీవు పెట్టేసి ఇంటిదారి పట్టాడు విజ్ఞానమూర్తి.

తలుపులు చప్పుడు కాకుండానెట్టి ఇంట్లో ప్రవేశించాడు. రాధ పెరట్లో వున్నట్లుంది.

"ఎంత నిర్లక్ష్యం. నా బదులు ఏ దొంగో వస్తే...." పళ్ళు నూరుకుంటూ చొక్కా విప్పబోయిన వాడల్లా ఆగిపోయాడు. టేబిల్ మీద ఓ కాయితం రెపరెపలాడుతోంది. దాని మీద పెన్ను ఎగరొద్దని బతిమాలుతోంది.

గబగబా ఆ కాయితం చూశాడు.

—ప్రియమైన శ్రీవారికి.

కోపం వచ్చింది కదూ? నేను.... అంతే రాసి వుంది. మధ్యలో ఆపేసి ఎందుకో బైటకెళ్ళింది కాబోలు.

మూర్తి మనస్సు కరిగిపోయింది. "పాపం బాధతో కుమిలిపోయి వుంటుంది. తనెంత నిర్దయగా వెళ్ళాడు ఆఫీసుకి. ఏదీ చేడిచి...." అనుకుంటూ అప్రయత్నంగా తలగడాల్ని పరిశీలించి తృప్తిపడ్డాడు.

"ఛ. పెళ్ళాం అంటే ఓ బానిస అని నర నరాల్లోనూ జీర్ణించుకుపోయింది.... కుళ్ళు బుద్ధి...."

"రాధ రాగానే 'క్షమించు రాధా' అని దగ్గ రకి తీసుకుందాం. నువ్వెలా వున్నావోననీ. కోపం వచ్చిందేమోననీ ఆఫీసరు ఎంత కోప్పడుతున్నాసరే వచ్చేశా. మెమో ఇస్తాడు. అంతేనా? నా రాధ ఆనందం ముందు అదో లెఖ్ఖా నాకు?

అన్నం కలిపి పెడితే మ్యాటినీకి వెళ్దామా? ఆఫీసుకు ఫైళ్ళమీద అక్షరాలు కనపడలేదు నువ్వే- నా మీద కోపం పోయిందా? తప్పు నాదే.... ఛ. నిన్ను నేను క్షమించటం ఏమిటి? నువ్వే నన్ను....నిజా నికి నీమీద కోపం కాదు రాధా- ఏదో చిరాకు— అంతే. నవ్వవేం? ఛ కన్నీళ్ళెం దుకు?

నా మనస్సుని బాధపెట్టావా? పిచ్చి రాధా ఎంత బేల మనస్సు నీది...."

తలుపు చప్పుడైంది. రాధ గుమ్మంలో నుంచుని "అప్పుడే వచ్చేశారా? ఏం ఒంటో ఎలా వుంది?" అంది.

విజ్ఞానమూర్తి గొంతు విప్పేలోగా మరో ఆసిలేషన్ పూర్తయింది. ఏదో పొర కప్పేసింది. గొంతుక్కేదో అడ్డం పడింది. తల మరోవైపుకి తిరిగింది.

"తల నొప్పిగా వుంటే లీవు పెట్టి వచ్చే శాను. ఏం? ఆమాత్రం హక్కు కూడా లేదా నాకు?"

●

'మార్కెట్టుకెళ్ళి కూరలు తీసుకుని. అలాగే సామాను కూడా తీసుకు రావాలిరా! బొత్తిగా అన్నీ నిండుకున్నాయి.' అంది అమ్మ.

"అబ్బ! నన్ను చంపకమ్మా! ఈ పార్ట్ టైమ్ జాబ్‌తో నిముషం ఖాళీలేక ఛస్తు న్నాను. ఏదో ఓ అరగంట ఇంట్లో కూర్చుంటే నువ్విలాగ పన్లు చెబుతావు. ఏ పద్మనో, వాసునో వెళ్ళనును. నేను మాత్రం వెళ్ళను" విసురుగా లేచాడు సత్యం.

"నే వెడతాలేరా! నీకు టైమవుతున్న ట్లుంది. వెళ్ళి స్నానం చెయ్యి." అనున యించింది రేణుక తమ్ముణ్ణి.

మాట్లాడకుండా బాత్‌రూమ్‌లోకి నడి చాడు.

పది అవుతూండగా బయల్దేరి బస్‌స్టాప్‌కు చేరుకుంది రేణుక.

"తెల్ల చీర కట్టుకున్నదెవరికోసమూ. మల్లెపూలు పెట్టుకొని దెవరికోసమూ" ఆ గార్దభరాగాన్ని వినలేకపోతూంది రేణుక అలాగని చెవులు మూలుకుంటే వాడు మరీ రెచ్చిపోతాడు. అందుకని విననట్లు నటించినా వాడు పాడటం మానలేదు.

"ఖర్మ! కొనుక్కునే రెండు చీరలూ రంగుల్లో అయితే అందరికీ తెల్సిపోతాయనే భయంతో తెల్లచీరలు కొనుక్కుంది. అది తప్పా?" విసుగ్గా అనుకుంది.



సామంచి కుసుమకుమారి

అంతలో బస్సు వచ్చింది. ఎలాగోలా ఎక్కి రాడ్ పట్టుకు నిలబడింది. భుజం మీద చెయ్యి పడటంతో విసురుగా తల తిప్పి చూసింది. భుజం మీద చెయ్యివేసిన వాడు కన్నుగీటుతూ "సారీ మేడమ్" అంటూ చేయి తీశాడు. 'ఛీఛీ వెధవలు' కనీసమైన సభ్యతా సంస్కారాల్లేని బ్రూట్స్' తిట్టుకుంది లోలోపలే రేణుక. అతను సరిగ్గా వెనుకనే నిలబడి స్పర్శా సుఖాన్ని అనుభవిస్తుంటే కారం రాసు కున్నట్లుంది రేణుకకు. ఏం చేయలేక నిస్స హాయంగా నిలబడిపోయింది. ఎలాగో మార్కెట్ రాగానే దిగిపోయింది.

కూరల ధరలు మండిపోతున్నాయి. తోటకూర కూడా పావలాకు తక్కువ లేదు. ఏం చెయ్యడం? కనీసం ఓ పూటైనా కూర లేనిదే ఎలా తినడం? ఆలోచన నుంచి తేరు కుని. ఏవో కూరలు తీసుకుంది. షాపుకెళ్ళి కావల్సిన సరకులన్నీ కొన్నది. బిల్ చూస్తే గుండె గుభేల్ మంది రేణుకకు. మూడు